## పర్సనల్ చట్టాలు:

# ఏకీకరణ కాదు, ప్రజాస్వామీకరణ జరగాలి

— కె. బాలగో...

ఉమ్మడి పౌరస్మృతి గురించి సుప్రీంకోర్టు ఏదోఒకటి అనడం, ఆతరువాత ఆవిషయమై కొంచెం చర్చజరగడం, ఆపైన అందరూ దాని సంగతి మరచిపోవడం చాలాకాలంగా దేశంలో జరుగుతూనే ఉంది.

రాజ్యాంగ ఆదేశిక సూత్రాలలోని ఆర్టికల్ 44లో దేశానికొక ఉమ్మడి పౌరస్మృతి తయారుచేయాలని రాసిఉన్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు కోపగించు కుంటున్నారంట. రాజ్యాంగ ఆదేశిక సూత్రాలలో ఇంకా చాలా విషయాలున్నాయి. అందరికీ పని కల్పించే మార్గం చూడమన్నారు, అందరికీ ఉపాధి అవకాశాలు ఉండేటట్టు చూడమన్నారు, స్త్రీ పురుషులకు సమానపనికి సమానవేతనం అందేటట్టు చూడమన్నారు, ప్రజారోగ్యాన్ని కాపాడమన్నారు, పిల్లలు పనివాళ్ళు కాకుండా చూడ మన్నారు, న్యాయవ్యవస్థ అందరికీ అందుబాట్లో ఉండేటట్టు చూడమన్నారు, శ్రామికులందరికీ కనీస జీవన ప్రమాణాలు కల్పించే వేతనం అందేటట్టు చూడమన్నారు, పరిశ్రమల నిర్వహణలో కార్మికులకు స్థానం కల్పించమన్నారు, పిల్లలందరికీ ఉచిత విద్యా బోధన చేయమన్నారు, పశుపోషణను, వ్యవసాయాన్ని తగినరీతిలో అభివృద్ధి చేయమన్నారు, పర్యావరణాన్ని సంరక్షించమన్నారు.

ఇవన్నీ కూడా రాజ్యాంగ ఆదేశిక సూత్రాలలో ఉన్నాయి. ఈ పనులు ప్రభుత్వం చేయడం లేదని 1980లలో ఇదే సుప్రీంకోర్టు అప్పుడప్పుడు ఆవేశపడుతుండేది. ఆ తరువాత అది మానేసి ఉమ్మడి పౌరస్మృతిని రూపొందించడం లేదని ఆవేశపడడం మొదలుపెట్టారు.

రాజకీయాలలో సంక్షేమవాదం వెనకడుగువేసి హిందుత్వవాదం బలపడలేదా? అట్లాగే.

అదీ యిదీ ఒకటేనని వ్యాఖ్యానించడం అతివాదంగా తోచవచ్చు. దానినొక కుట్రగా అర్థం చేసుకుంటే అతివాదమనే అనక తప్పదు. కానీ మన సుప్రీంకోర్టు అభిప్రాయాలు స్థూలంగా అప్పటి ప్రధాన రాజకీయ భావజాలానికి సమాంతరం గానే ఉన్నాయనేది వాస్తవం. నెహ్రూకాలంలో ఉదారవాద సంక్షేమ రాజ్యభావన సుప్రీంకోర్టు ప్రధానభావజాలంగా ఉండింది. ఇందిరాగాంధీకాలంలో ఇంకొంచెం వేడెక్కిన వామపక్ష ధోరణి మూలంగా ఉండింది. ఇప్పుడు ప్రపంచీ కరణకు అనుకూలంగా వుంది. బ్రాహ్మణీయ భావజాలమూ బలపడు తున్నది. ఇందులో కుట్రల కోసం వెతకవలసిన అవసరం లేదు. ఏ సమాజంలోనైనా సామాజిక ఆర్థిక రంగాలలో పైభాగాన ఉన్నవారి భావాలు స్థూలంగా ఒకేమూసలో ఉండటం, ఒకేమూసలో ... తుండటం ఆశ్చర్యపోవలసిన విషయం కాదు. దానికి మినహా... లుండవని గానీ, ఆ మినహాయింపుల వల్ల ఏ ప్రయోజ... ప్రజలకు లేదని గానీ అనుకోనంత కాలం ఈ సత్యాన్ని గుర్తిం... వల్ల వచ్చిన నష్టమూ ఏమీలేదు.

ఇక ఉమ్మడి పౌరస్మృతి గురించి మాట్లాడుకుందాం. ... స్మృతి' అనేది 'పర్సనల్ లా'కు వేరేపేరు. వివాహం, ఆస్తివార... విడాకులు, దత్తత, భరణం మొదలైన విషయాలను 'పర్స... అంటారు. ఇవి ఆయా ప్రజల సంప్రదాయక ఆచా... సన్నిహితంగా ముడిపడి ఉంటాయి. ఆచారాలతో మతం ప్ర... ఉండనే వుంటుంది.

దేశానికంతా ఒకే నేరస్మృతి, ఒకే 'సివిల్ లా' ఉన్నట్టు ... 'పర్సనల్‌లా' ఉండాలనీ అప్పుడే దేశసమైక్యత పదిలంగాఉంటు... సుప్రీంకోర్టు జడ్జీలు అన్నారట. ఎందుకు మాత్రం చెప్పలేదు. ... ఒకభాష మాట్లాడం, ఒకరకమైన తిండితినం, ఒకరకమైన ... వేసుకోం, అయినా దేశ సమైక్యతకు నష్టం లేనప్పుడు ... విడాకులు, ఆస్తివారసత్వం మొదలైన విషయాలలో భిన్నత్వం ... ఏమొచ్చింది?

'పర్సనల్ లా'లో భిన్నత్వాన్ని తొలగించాలని కాక, దానిని ... స్వామిక విలువల ప్రాతిపదికన ఆధునీకరించాలన్న ప్రయత్నం ... రకాల సంస్కర్తలు గడచిన వందసంవత్సరాలలో చాలాసార్లుచే... అంబేద్కర్ న్యాయశాఖామాత్యునిగా హిందూ పర్సనల్ చట్టా... ఈ అర్థంలో ఆధునీకరించాలని ప్రయత్నం చేశాడు. ... హిందువుల వ్యతిరేకతకారణంగా అది అరకొరగాసాగి ఆగిపోయి... దానిని పూర్తిచేయాలని అనేబదులు హిందువులకు, ముస్లిం... క్రైస్తవులకు అందరికీ వర్తించే ఒకేఒక పర్సనల్ లాను తయా... చేయాలని అంటున్నారు. ఇప్పటికే 'హిందువు' అన్న మాటకిం... అనేక సంప్రదాయాలను తీసుకొచ్చేసి వాటి ప్రత్యేకతలను నా... చేశారు. బ్రాహ్మణీయ హిందూ సంస్కృతే 'హిందూ' ప్రజల... సంస్కృతీ అయింది. ముస్లింలలోనూ అదే జరిగింది. మతం ... ముస్లింలైనప్పటికీ వివాహం, విడాకులు, ఆస్తిహక్కులు మొద... విషయాలలో స్థానిక సంప్రదాయాలను ఆచరిస్తున్న వారంద... 1937 తరువాత షరియత్ చట్టం కిందికి తీసుకొచ్చేశారు.

బలవంతపు ఏకీకరణ కారణంగా కొంత ప్రజాస్వామిక లక్షణం ఉప సంప్రదాయాలు తమ ఉనికిని పోగొట్టుకొని ఇటు బ్రాహ్మణీయ హిందూ చట్టం కిందికో, అటు షరియత్ కిందికో వచ్చేశాయి. ఇప్పుడింక ఎవరిని ఉద్ధరించడానికి 'అందరికీ ఒకే పర్సనల్ చట్టం' అన్న నినాదం తీసుకొస్తున్నారా?

జరగవలసింది పర్సనల్ చట్టాల ప్రజాస్వామీకరణ. వాటి ఏకీకరణ కాదు. పర్సనల్ చట్టాలలోని సామాజిక అంశం స్త్రీ పురుష సంబంధాలు, వివాహం, విడాకులు, ఆస్తిహక్కులు-వీటన్నిటిలోనూ ప్రధానమైన ప్రశ్న స్త్రీలకూ పురుషులకూ సమాన హక్కులు కల్పిస్తున్నారా లేదా అనేది. అన్ని మత సంప్రదాయాలూ ఈ విషయంలో స్త్రీలకు అన్యాయం చేశాయనేది నిర్వివాదం. ఆయా మత సంప్రదాయాలలో కొంచెం ప్రజాస్వామిక స్వభావం గల ఉప సంప్రదాయాలైనా ఉండివుంటే వాటిని ప్రధాన సంప్రదాయంలోకి కలిపేసుకోవడం ద్వారా వాటి గొంతు నులిమేశారు.

ఒక్కొక్క 'పర్సనల్ చట్టం'లోని అప్రజాస్వామిక లక్షణాలను గుర్తించి తొలగించే ప్రయత్నం అవసరం. అది 'నిపుణులు' చేసే పనికాదు. దానికి రాజకీయ కార్యాచరణ కావాలి. ఆపైన భిన్నమైన పర్సనల్ చట్టాలలో భిన్న లక్షణాలుంటే ఉండనివ్వండి-వాటినన్నిటినీ ఒకే మూసలోకి పోయవలసిన అవసరం ఏముంది? ఇస్లాంలో కొడుకుకు ఆస్తిపైన హక్కు తండ్రి చనిపోయేదాకా రాదు. అప్పటిదాకా దానిని అనుభవించే హక్కు మాత్రమే కొడుకుకు వుంటుంది. హిందూ సంప్రదాయంలో మగపిల్లవాడు పుట్టిన క్షణమే పూర్వీకుల ఆస్తిలో వాటాదారుడవుతాడు. మైనారిటీ తీరగానే తనవాటాతీసుకొని వేరుపడ వచ్చు. రెండు సంప్రదాయాల్లోనూ స్త్రీకి ఆస్తిపైన హక్కే లేదన్నది సామాన్య గుణం. (ఇక్కడ 'ఉమ్మడి పౌరస్మృతి' ఇప్పటికే ఉంది) ఈ అప్రజాస్వామిక లక్షణాన్ని రెండు సంప్రదాయాల నుండీ తొలగించటం అవసరం గానీ, ఇతరత్రా వాటిలోని భిన్నత్వాన్ని తొలగించవలసిన అవసరం ఏముంది? ఇస్లాం వివాహ బంధాన్ని కేవలం ఒక సెక్యులర్ 'కాంట్రాక్ట్'గా భావిస్తుంది. హైందవం దానిని పవిత్ర బంధంగా భావిస్తుంది. రెండూ స్త్రీకి వైవాహిక జీవితంలో హింస నుండి రక్షణ కల్పించలేకపోయాయన్న చేదువాస్తవానికి పరిష్కారం కావాలి గానీ, వారి భావనను వీరో వీరి భావనలను వారో అంగీకరించవలసిన అవసరం ఏముంది? ❍

---

(16వ పేజీ తరువాయి)

ప్రమాదం జరిగిన 18, 19 లెవల్ సెక్షన్లలో తవ్వకాన్ని బొగ్గుపొరలో లోపాలున్నాయని 2000 సంవత్సరంలోనే నిలిపేశారు. కానీ ఇప్పుడు 7 ఎల్.ఇ.పి.లో బొగ్గు అయిపోయింది. కాబట్టి అక్కడక్కడా వదిలేసిన బొగ్గును తవ్వుతున్నారు. ఇది కూడా తవ్వకం పూర్తికాగానే ఇక గనిని పూర్తిగా మూసేస్తారన్నమాట. మూసివేతకు సిద్ధమవు తున్నందునే ఇందులో పనిచేసే కార్మికుల్లో చాలామందిని యాజమాన్యం ఇతర గనులకు ఇప్పటికే బదిలీ చేసింది.

18, 19వ లెవల్ సెక్షన్లలో బోరువేసి ముందుగానే నీళ్ళున్నదీ, లేనిదీ తెలుసుకోవలసింది. కానీ ఆ పరీక్షలు జరగలేదు. గతంలో ఇసుక నింపిన మేనేజరు బదిలీ అయ్యారు. ఈ మధ్యనే గనికి కొత్త అధికారులను యాజమాన్యం పోస్టింగు చేసింది. కింది సెక్షన్లలో ఇసుక నింపిఉన్నారు. కనుక ప్రత్యేకంగా బోర్లువేసి పరీక్ష చేయవలసిన అవసరం లేదనుకున్నారేమో, తెలియదు. మొత్తం మీద నీళ్ళకొరకు పరీక్షలు జరగలేదన్నది వాస్తవం.

ఈపరిస్థితిలోనే ప్రమాదం జరిగింది. 18వ లెవల్నుండి నీళ్ళు వేగంగా ప్రవహించి 19వ లెవల్ను ముంచేసినాయి. ప్రమాదం మధ్యాహ్నం 1-30 గంటలకు జరిగింది. సాధారణంగా ఆ సమయంలో బొగ్గుగనిలో కార్మికులు ఎక్కువగా ఉండరు. బొగ్గుగని లోపల పనిచేసే వాళ్ళలో సంఖ్యాపరంగా చూస్తే ఫిల్లర్లు ఎక్కువగా వుంటారు. బొగ్గును తవ్వి టబ్బులలో నింపేది వారే. ఈ కార్మికులకు పీస్‌రేటున జీతాలిస్తారు. అంటే నింపిన టబ్బుల సంఖ్యనుబట్టి జీతం ఇస్తారు. ఫిల్లర్లు ఒంటిగంట దాటి పనిచేయరు. అప్పటికే ఒక్కొక్క ఫిల్లరు సగటున ఒకటి, ఒకటిన్నర టబ్బులు నింపి బయటకు వస్తారు. 19వ లెవల్ కార్మికులు కూడా పని నిలిపేసారు. కానీ అధికారులు రెండుటబ్బులు నింపమని వత్తిడిచేయటంతో మళ్ళీపని మొదలుపెట్టారు. ఆవిధంగా ప్రమాదంలో చిక్కుకున్నారు. జలసమాధి అయ్యారు. "గత మేనేజరు ఉత్పత్తిలో రికార్డు సృష్టించారు. కానీ 17 మందిని బలితీసుకున్నార"ని కార్మికులంటున్నారు. వారన్న దానిలో వాస్తవమున్నది. యాజమాన్యంలో పేరుకొనిపోయిన అవినీతి వలన ఈ ప్రమాదం జరిగింది. టార్గెట్లను సాధించే లక్ష్యంతో సేఫ్టీ నియమాలను ఉల్లంఘించడం వలన ఈ ప్రమాదం జరిగింది.

యాజమాన్యం చర్యలవలన జరిగిన ఈఘటన ప్రమాదంఅనడం సరికాదు. ప్రమాదం అంటే అనుకోకుండా జరిగినచర్య. ఈ ఘటన అనుకోకుండా జరిగిందికాదు. యాజమాన్యం కావాలనిచేసిన చర్యల ఫలితమే ఈఘటన. అందుకే జూనే 16న 7 ఎల్.ఇ.పి.లో జరిగింది. ప్రమాదం కాదు యాజమాన్యం చేసిన హత్యాకాండ. ❍

అనివార్య కారణాల వల్ల నిత్యజీవితంలో బహుళజాతి సంస్థలు-3ను అందించలేకపోతున్నాము. వచ్చేసంచికలో అందించగలము. -సంపాదకులు